క్లుప్తంగా

మంత్రిని కలిసిన కొమ్మూరి



శుభాకాంక్షలు తెలుపుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ సీటు కొమ్మూరికే ఇవ్వాలి

మద్దూరు(హుస్నాబాద్): భువనగిరి ఎంపీ సీటు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వూట్ల శ్రీధర్‌రెడ్డి అధిష్టానాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి జనగామలో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారన్నారు. భువనగిరి ఎంపీ సీటు కొమ్మూరికి కేటాయిస్తే ఆయన విజయం ఖాయమన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి



సతీష్‌కుమార్

హుస్నాబాద్: 2024 కొత్త సంవత్సరం పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు సోమవారం మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప ఆలయంలో పడి పూజ మహోత్సవం

హుస్నాబాద్: 2024 నూతన సంవత్సరం పురస్కరించుకొని పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం విశేష పూజలు జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో దివ్య పదునెట్టాంబడి నిర్వహించారు. 108 లీటర్ల ఆవుపాలతో స్వామి వారికి అభిషేకం, పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, కౌన్సిలర్లు వాల సుప్రజ, సరోజన, వల్లపు రాజు, అయిలేని శంకర్ రెడ్డి, గురు స్వాములు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ కన్నుమూత



ఎల్లారెడ్డి (ఫైల్)

బెజ్జంకి(సిద్దిపేట): అనారోగ్యంతో బెజ్జంకి మాజీ ఎంపీపీ గుండా ఎల్లారెడ్డి సోమవారం మండలంలోని ఆయన స్వగ్రామం బేగంపేటలో కన్నుమూశారు. మండలాల వ్యవస్థ ప్రారంభమైన తొలి సారి ఉమ్మడి మండలానికి టీడీపీ నుంచి ఎంపీపీగా చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిలాలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. సుమారు 25 ఏళ్ల క్రితం జనశక్తి నాయకులు హత్యాయత్నం చేయగా త్రుటిలో తప్పించుకున్నాడు. ఆయన చాతిలో తూటా ఉంది. ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మృతికి వివిధ పార్టీల నాయకలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అనాథలకు అండగా లిటిల్ సోల్జర్ ఫౌండేషన్

గజ్వేల్‌రూరల్: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మండల పరిధిలోని కొల్గూరు గ్రామానికి చెందిన నీరుడి భాస్కర్ ఏడాది క్రితం మృతి చెందగా, అతని భార్య కవిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం వారి కోసం క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన

కోహెడ(హుస్నాబాద్): సైబర్ నేరాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో పూసల సంక్షేమ సంఘం భవనంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను పాటల రూపంలో వివరించారు. అపరచితులకు వ్యక్తిగత వివరాలు తెలపొదన్నారు.

న్యూ ఇయర్ జోష్

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముంగిళ్లలో రంగవల్లులతో ఉత్సాహంగా స్వాగతం పలికారు. చిన్నాపెద్ద న్యూఇయర్ వేడుకల్లో నందడి చేశారు. కేకులు కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. మరికొందరు దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు.



బెజ్జంకి(సిద్దిపేట): హైదరాబాద్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



హుస్నాబాద్‌లో కేకు కట్ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత



దుబ్బాకలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత, భూంరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు



చేర్యాల(సిద్దిపేట): షాలేము ప్రార్థనా మందిరంలో కేకు కట్ చేస్తున్న క్రైస్తవ సోదరులు



చిన్నకోడూరు(సిద్దిపేట): అనంతసాగర్ దేవాలయం వద్ద భక్తుల సందడి



తొగుట(దుబ్బాక): రాంపురం కోటిలింగాల దేవాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న శ్రీమాధవానంద సరస్వతి



నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల వేంకటేశ్వరాలయంలో గోపూజ చేస్తున్న పూజారి



జగదేవ్‌పూర్(గజ్వేల్): కొండపోచమ్మ ఆలయంలో..



శ్రీ ఉమాపార్థీశ్వర కోటిలింగాల ఆలయంలో దైవదర్శనం కోసం క్యూ లైన్‌లో వేచిచూస్తున్న భక్తులు



దుబ్బాకలో ముగ్గు వేస్తున్న చిన్నారి

క్రీస్తు జననం లోకానికి దివ్య సందేశం

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దౌల్తాబాద్(దుబ్బాక): ఏసుక్రీస్తు జననం లోకానికి దివ్య సందేశమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో అగాపే, సీయోను ప్రార్థనా మందిరాల్లో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్లు నవీన్, దినకర్ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మెర పూజిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, మల్లేశంపల్లి సర్పంచ్ దార సత్యనారాయణ, తిర్మలాపూర్ ఎంపీటీసీ దేవేందర్, మండల కో ఆప్షన్ సభ్యుడు హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భీమా కోరేగాంవ్ అమరులకు ఘన నివాళి



గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

హుస్నాబాద్: పీష్వాల అరాచకాలను భరించలేక యుద్ధం చేసిన మహర్ వీరుల పోరాటపటిమ గొప్పదని పలువురు వక్తలు కొనియాడారు. మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలో పీష్వాల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1818 జనవరి 1న మహర్లు చేసిన చారిత్రాత్మక పోరాటదినం పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పీష్వాల నియంతృత్వ ధోరణి భరించలేక మహర్ వీరులు ప్రాణాలకు తెగించి పోరాడాన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శమైందన్నారు. కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో భీమాకోరెగావ్ విజయ్ దివాస్ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, బెజుగామలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త వార్తలు

◆ **సహజ వనరులను సంరక్షించాలి**

మద్దూరు(హుస్నాబాద్): ఉమ్మడి మద్దూరు మండలంలోని సహజ వనరులను అధికారులు సంరక్షించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దల మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సివిల్ కాంట్రాక్టర్‌లకు లబ్ధి చేకూర్చే విధంగా ఇసుకను అధికారులు ఉచితంగా అందించడం సరికాదన్నారు. సహజ వనరులను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

◆ **ఎంపీటీసీకి పరామర్శ**

దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని శేరిపల్లి బందారం ఎంపీటీసీ జోడు నవీన్‌కుమార్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపీటీసీని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, తిర్మలాపూర్ ఎంపీటీసీ దేవేందర్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

◆ **మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు అందజేత**

సిద్దిపేటజోన్: చలికాలంలో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లు అందజేసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు దాతృత్వం చాటుకున్నారు. స్థానిక నెక్లెస్ రోడ్డుపై నిత్యం వాకింగ్ చేసే వందలాది మంది ఫ్రెండ్లీ వాకర్స్ పేరిట అసోసియేషన్ ఏర్పాటు చేసుకొన్నారు. సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు కోమటిచెర్వును శుభ్రం చేసే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పర్యాటక శాఖ సిబ్బందికి స్వెట్టర్లు అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, దుర్గయ్య, జైపాల్ రెడ్డి, రాజు, పద్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అంజయ్య, చంద్రం, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ **క్యాలెండర్ ఆవిష్కరణ**

సిద్దిపేటజోన్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో సిద్దిపేట కు చెందిన మహేష్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ**

దుబ్బాకటౌన్: పట్టణంలో మంగళవారం బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. సభకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పట్టణంలోని రజనీకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగే కృతజ్ఞత సభకు తరలిరావాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దుబ్బాక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి, పాండి తదితరులు ఉన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతల పంపిణీ



రాంపూర్‌లో పూజిత అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు



కుకునూరుపల్లిలో అక్షింతలను పంపిణీ చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): అయోధ్య రామమందిర పూజిత అక్షింతలు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చేరాయి. సోమవారం అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామ భక్తులు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్నందున హిందువులు దీపాలు వెలిగించాలన్నారు.

ఇంటింటికి అక్షింతల పంపిణీ

కొండపాక(గజ్వేల్): అయోధ్య రామతీర్థ ట్రస్ట్ ద్వారా అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో అయోధ్య రామతీర్థ ట్రస్ట్ మండల అధ్యక్షుడు నందమూరి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగనుండటంతో ప్రతీ ఇంటికి అక్షింతలను పంపిణీ చేస్తున్నామన్నారు.

ప్రతీ ఇంటికి అక్షింతలను అందించాలి

బెజ్జంకి(సిద్దిపేట): అయోధ్య రామతీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన అక్షింతలను ప్రతీ ఇంటికి అందించాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు భార్గవ్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ ప్రముఖ్ అమరేంద్ర ప్రసాద్ అన్నారు. అక్షింతల కలశాలకు సోమవారం బెజ్జంకి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గ్రామాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల, ఎంపీటీసీ కొలిపాక రాజు, సర్పంచ్‌లు ద్యావనపెల్లి మంజుల, రావుల మొండయ్య, శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ రాములు, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల శోభాయాత్ర

దుబ్బాకటౌన్: శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతల వితరణ జనజాగరణ శోభాయాత్ర సోమవారం దుబ్బాక లో ఘనంగా జరిగింది. యాత్ర పట్టణంలోని బాలాజీ ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా సాగింది. భక్తులు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.

ముత్యంరెడ్డి సేవలు చిరస్మరణీయం



దుబ్బాకలో ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక: దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధికి మాజీ మంత్రి దివంగత చెరుకు ముత్యం రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగరి రవి అన్నారు. సోమవారం దుబ్బాకలో చెరుకు ముత్యం రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు.

తొగుట(దుబ్బాక): మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 79వ జయంతిని సోమవారం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తుక్కాపూర్‌లో ముత్యంరెడ్డి విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి సతీమణి చెరుకు విజయమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్(దుబ్బాక): దివంగత ముత్యంరెడ్డి జయంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. సోమవారం దౌల్తాబాద్‌లో శివాజీ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయికులు

మెదక్ మున్సిపాలిటీ: మున్నూరు కాపులందరూ ఐక్యంగా, అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ జగపతి సూచించారు. సోమవారం పిట్లం బేస్ సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపులు సంఘటితంగా ఏకమైతే ఉండే ప్రయోజనాలను, ఐక్యతతో ఉండాల్సిన అవశ్యకతను వివరించారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కానుగు రాజశేఖర్, పట్టణాధ్యక్షుడు కొంగటి గట్టేశ్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆది బలరాం, రమేశ్, కోశాధికారి మెరుగు రాజు, ఆయా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

తూప్రాన్: అయ్యప్ప దేవాలయంలో రుపేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా అన్నదానం నిర్వ హించారు. కార్యక్రమంలో నేతి మహేశ్, సత్య నారాయణ, అంజాగౌడ్, యాదగౌడ్, భిక్షపతి గౌడ్, రమేశ్‌రెడ్డి, శ్రీహరి, నాగేశ్, తిమ్మాపురం నర్సింలు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

రామాలయంలో భక్తుల పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పాశుర సేవ, స్వామివారికి చెక్కర పొంగలి నైవేద్యంగా సమర్పించారు. ధనుర్మాసంలో పొట్లపల్లి రామాలయంలో ఏటా భక్తులు నిత్య పూజలు చేస్తారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామివారి దర్శనం కోసం తరలి వస్తారు. కార్యక్రమంలో అర్చకులు పరాంకుశం వెంకట రామకృష్ణ, దీపక్‌మిశ్రా, కానుగుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.